# చైనీస్ చక్కర్‌లో తెలుగు డాక్టర్లు

ఆంధ్రభూమి బ్యూరో

హైదరాబాద్, నెల్లూరు, ఆగస్టు 20: రాష్ట్రంలోని వైద్యకళాశాలల నుంచి ఏటా మూడున్నర వేల మంది డాక్టర్లు తయారవుతుంటే చైనాలో అంతకు మూడు రెట్ల మంది తెలుగు వారు డాక్టర్లు కానున్నారు. చైనాలోని వివిధ యూనివర్సిటీల్లో చదివే ఎంబిబిఎస్ కోర్సు గుర్తింపుపై కోర్టుల్లో పలు కేసులు నడుస్తున్నాయి. అయితే ఈలోగా పెద్ద సంఖ్యలో విద్యార్థులు మాత్రం చైనా ఎంబిబిఎస్ కోర్సుల కోసం పరుగులు తీస్తున్నారు. 2002 నాటి చట్టం ప్రకారం చైనా ఎంబిబిఎస్ కోర్సుకు మన దేశంలో గుర్తింపు ఉంటుందని, దీనిపై ఎలాంటి అభ్యంతరాలు లేవని చైనా ఎంబిబిఎస్ కోర్సుకు మన రాష్ట్రంలో కన్సల్టెంట్‌గా ఉన్న సంస్థలు చెబుతున్నాయి. కానీ విద్యార్థులు మాత్రం తమ భవిష్యత్తు ఎలా ఉంటుంది? చైనాలో ఐదేళ్ల చదువును పూర్తి చేసుకున్న తరువాత తమ భవిష్యత్తు ఏమిటో అని కలవరపడుతున్నారు. గత రెండేళ్ల నుంచి మన రాష్ట్రం నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు చైనాలో ఎంబిబిఎస్ కోర్సు చదివేందుకు వెళుతున్నారు. మన రాష్ట్రంలో మెడికల్ కాలేజీలో మేనేజ్‌మెంట్ కోటా కింద మెడికల్ సీటుకు 30 నుంచి 50 లక్షల వరకు ధర పలుకుతోంది. చైనాలో భోజన ఖర్చుతో సహా మొత్తం తొమ్మిది లక్షల రూపాయల్లో కోర్సు పూర్తవుతోంది. ఖర్చు విషయంలో ఇంత సానుకూలత ఉన్నప్పటికీ మెడికల్ కౌన్సిల్ మాత్రం చైనా ఎంబిబిఎస్‌పై స్పష్టమైన వైఖరి వెల్లడించడం లేదు. గతంలో ఇంజనీరింగ్ చదువు కోసం మన రాష్ట్రానికి చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో కర్నాటకకు వెళ్లినట్టుగా ఇప్పుడు మెడికల్ చదువు కోసం చైనా వెళుతున్నారు. ఇంజనీరింగ్ విద్యపై రాష్ట్రంలో పూర్తి ఉదార స్వభావాన్ని అవలంభిస్తున్నా, మెడికల్ విద్య విషయంలో కొంత కఠినంగానే ఉంటున్నారు.

ఇంజనీరింగ్ కాలేజీలకు ఎడాపెడా అనుమతులు ఇస్తూ సీట్ల భర్తీకి సైతం అనేక నిబంధనలను సడలిస్తున్నారు. అయితే మెడికల్ కాలేజీల విషయంలో ఇంకా ఇలాంటి పరిస్థితి ఏర్పడలేదు. రెండేళ్ల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు మెడికల్ చదువు కోసం చైనా వెళుతున్నారు. చైనాలో మొత్తం వంద యూనివర్సిటీల్లో ఎంబిబిఎస్ కోర్సులు ఉండగా, వీటిలో 15 యూనివర్సిటీల్లో ఇంగ్లీష్ మాధ్యమంగా మెడిసిన్ కోర్సు బోధిస్తున్నారని కన్సల్టెంట్లు చెబుతున్నారు. 2002 నుంచి చైనాలోని కొన్ని యూనివర్సిటీల్లో ఇంగ్లీష్ మీడియంలో మెడికల్ కోర్సు నిర్వహిస్తున్నారు. 2003 నుంచి మన దేశానికి చెందిన విద్యార్థులు చైనా వెళ్లడం ప్రారంభమైంది. మన దేశం నుంచి మొత్తం 20 వేల మంది మెడిసిన్ కోర్సు కోసం చైనా వెళ్లగా వీరిలో పది వేల మంది మన రాష్ట్రానికి చెందిన వారే ఉన్నారు. ఈ ఒక్క సంవత్సరమే ఐదు వేల మంది తెలుగువారు మెడిసిన్ కోర్సు చదివేందుకు వెళ్లినట్టు (మిగతా 7వ పేజీలో)